

# వెన్నెల వేడిగా ఉంటుంది

వై. రఘునాథరావు

ఎండ చాలా తీక్షణంగా ఉంది. నాలుగురోడ్ల కూడలి అది. రోడ్డుమీద తారు కరిగి కాలు పెడితే వెళ్ళ్తాకుంగుతోంది. ముసలాయన ఆయాసంగా రోడ్డు అవతలివైపు నుంచి ఇవతలివైపుకు రావడానికి ప్రయత్నిస్తూ సగం దారిలో కూలబడి పోయాడు. ఇవతలివైపున్న హోటలు కిటికీలోంచి చూసిన విశ్వేశ్వరరావు చప్పున బయటికివచ్చి ముసలాయన్ని లేవనెత్తాడు. అతణ్ణి మెల్లగా నడిపిస్తూ హోటలులోకి తీసుకొచ్చి కూర్చోబెట్టేడు. ముసలాయన కళ్లజోడులోనుంచి చూడడానికి ప్రయత్నిస్తూ, ఒక వేడి నిట్టూర్పు విడిచి "మంచి నీళ్లు" అని గొణిగాడు. విశ్వేశ్వరరావు ఒక గ్లాసు మజ్జిగ తెప్పించేడు. మజ్జిగ తాగిన కొన్ని క్షణాలకి ముసలాయన ప్రాణాలు కాస్త కుదుట పడ్డాయి. హోటలు చాలావరకు ఖాళీగా వుంది. ద్వారానికి కట్టినవట్టివేళ్ల చాపలోంచి చల్లనిగాలి అప్పుడప్పుడు తొంగిచూస్తోంది.

విశ్వేశ్వరరావు సిగరెట్టు ముట్టించాడు.

"మీ ఇల్లెక్కడ"? అని అడిగేడు ముసలాయన్ని.

"ఆ?" అన్నాడాయన ఎడమ చెవిమీద చెయ్యి ఉంచుతూ.

"మీ ఇల్లెక్కడ?" ఈ మారు గొంతుకని బాగా హెచ్చించేడు రావు. ముసలాయన ఇది విని పించుకోలేదు. ఏదో పూరికే ఆలోచిస్తున్నాడు.. గొణగడం ప్రారంభించాడు.

"........ఏమిటువుందో......చాలా పనుంది పరీక్షలు...పసి పిల్లలు......ఇంటికి రాకపోతే...... వెళ్లాలి"


ముసలాయన లేవడానికి బ్రహ్మప్రయత్నం చేసి మళ్లీ కూలబడిపోయాడు. విశ్వేశ్వరరావు ఆయన్ని లేవ నెత్తి బిల్లు చెల్లించి హోటలు బయటికి వచ్చేడు. అరుగుమీద బీడీ కాల్చుకుంటూ కూర్చున్న ఓ డ్రైవర్ "కారు తీసుకురానా సార్!" అని అడిగాడు.

"తెద్దువుగాని. ఈ ముసలాయన ఎవరో నీకు తెలుసా?"

"తెలీకేం? మావీధి చివర్నే ఈయనా, ముసలావిడా ఉంటున్నారు.

"మరెవరూ లేరా?"

"ఈయన వాటాలో ఎవరూ లేరు. పక్క వాటాలో మన హెడ్‌గుమస్తాగారు ఉన్నారు."



"ఇప్పుడీ ఎండలో ఎక్కడికి బయలుదేరాడంటావ్?"

"పరీక్షలు కదండీ. దగ్గర్లో ఒక హైస్కూలుంది. అందు బహుశా ఆ అమ్మాయి చదువుతూంది గాబోలు."

"అయితే హైస్కూలుకి పద" ముసలాయన్ని కారులో కూర్చోబెట్టి హైస్కూలుకి వెళ్లేడు విశ్వేశ్వరరావు. హైస్కూలు చూడగానే ముసలాయన ముఖం విప్పారింది. ఆవరణలో ముసలాయన్ని ఎవరో గుర్తుపట్టేరు..

"ఏమేవ్ శాంతా! మీతాత నీకోసం వచ్చాడు" అని కేక వేస్తూ ఒక గదివైపు పరుగెత్తిందామె. విశ్వేశ్వరరావు ఆమెని అనుసరించాడు. గదిలో అడుగు పెట్టగానే లోపల అంతా కూర్చొని టిఫిన్‌కారియర్‌లలోంచి భోజనం చేస్తున్నారు. విశ్వేశ్వరరావు కాస్త మొహమాట పడ్డాడు. గుంపులోంచి ఒక అమ్మాయి "ఆ పక్క గదిలో కూర్చోండి. ఇప్పుడే వస్తాను" అంది.

అయిదు నిమిషాల తర్వాత మూతి తుడుచుకుంటూ వచ్చింది. తాతని చూచి ముఖం చిట్లించింది. విశ్వేశ్వరరావుని చూసి "మీరెవరూ?" అంది. విశ్వేశ్వరరావు దానికి సమాధానమివ్వదలుచుకోలేదు.

"ఈయన మీకోసం వస్తూ దారిలో ఎండ దెబ్బకి పడిపోయేడు. నేను దగ్గరుండి తీసుకు వచ్చేను. మీరివాళ ఇంటికెందుకు వెళ్లలేదు?" ఎదురుప్రశ్న వేసేడు.

"ఇవాళ రెండు పేపర్లు ఉన్నాయి—పొద్దున్నా, మధ్యాహ్నం కూడా. తాతకి బ్రహ్మ చెముడు. చెప్పినా బోధపడదు. అప్పటికీ పొరుగువాళ్లకి అప్పచెప్పి వచ్చేను. మరి ఎలా వచ్చేసేడో!" తాతని చూసి కళ్లతో బెదిరించింది, చిన్నకుర్రాడిని లాలించినట్టు. తాత నవ్వేడు. మెల్లిగా లేస్తూ "ఇంటికి పద" అన్నాడు. ఆమె ఒక నిట్టూర్పు విడిచింది.

"మా పేరా? మళ్లీ అదేవరస. మీరిక వెళ్లండి థ్యాంక్స్" అంది చిరునవ్వు నవ్వుతూ.

"మీరు మరోలా అనుకోకపోతే ఈయన్ని మీ ఇంటి దగ్గర దిగబెట్టిపోతాను. నాకిప్పుడేమీ పని లేదు." అన్నాడతను.

"అబ్బెబ్బే. మీకాశ్రమ ఎందుకు?" అంది.

"శ్రమకేం ఉంది? మీరు పరీక్ష శ్రద్ధగా వ్రాసి నిశ్చింతగా ఇంటికి పోవచ్చు. లేకపోతే మీతాత పరీక్షహాలులోకే వచ్చేస్తాడేమో!"

ఆమె కాస్సేపు ఆలోచించి "మీ ఇష్టం" అంది. తాతవైపు తిరిగి ఏవేవో సౌంజ్ఞలు చేసింది. తాత అయిష్టంగా లేచి విశ్వేశ్వరరావుని అనుసరించేడు. పోతూ పోతూ విశ్వేశ్వరరావు ఒకసారి వెనక్కి తిరిగాడు. ఆమె తనవైపే చూస్తోంది. చప్పున సిగ్గుపడి ముఖం తిప్పేసుకుని హాల్లోకి వెళ్లిపోయింది. విశ్వేశ్వరరావుకి ఆ నవ్వు వచ్చింది. జేబులోంచి చిన్న దువ్వెన తీసి క్రాపింగు దువ్వుకున్నాడు. జేబురుమాలతో ముఖం తుడుచుకున్నాడు. సన్నగా ఈలవేస్తూ కారువైపునడిచాడు. డ్రైవర్‌తో "తిన్నగా వీళ్ల ఇంటికి పద. ముసలాయన్ని అక్కడ దిగబెడదాం" అన్నాడు.

గొప్పవాళ్ల పేటల్నీ, పూరిపాలెమేరల్లో పోర్లే బీదలగుడిసెల్నీ కలిపేవీధి ముసలాయనది. ఆ వీధిలో అన్నీ పెంకుటిళ్లే. డాబాలూ లేవు. గడ్డి పాకలూ లేవు. అక్కడక్కడా కొన్ని ఖాళీస్థలాలున్నాయి. ఆ జాగాల్లో పందులు కొన్ని ఎండ తీక్షణకి ఇంకిపోయిన బురదగుంటల్లో వీపులు రాస్తూ తీవ్రంగా వాదించుకుంటున్నాయి. వీధి చివరిని ఉంది ఒక పెద్ద జాగా. ఆ జాగా చుట్టూ ఒకానొకప్పుడు ఒక పిట్టగోడ ఉండేది. ప్రస్తుతం అక్కడక్కడ కొన్ని నాచుపట్టిన ఇటికలూ, గోడచుట్టూ మొలిచిన బ్రహ్మచెముడు డొంకలూ ఉన్నాయి. పిట్టగోడలో, లోనికి పోయేదారి దగ్గర విరిగిపోయిన కర్రగేటు ఒకటి పీంపిరి పట్టిన బందంలో మెల్లగా వూగుతోంది. జాగా లోపల రెండు ఇళ్లున్నాయి. కిందటి తరం శ్రీమంతులెవ్వరో ఒక ఇంటిని వసతి గృహంగా, దానికి కాస్త ఎడంలో ఉన్న రెండో ఇంటిని నౌకర్ల ఉనికిగా వాడుకునే వారు.

డ్రైవరు రామస్వామి కారుని నేరుగా చిన్న ఇంటివైపు నడిపి ఇంటిముందున్న మామిడి చెట్టునీడలో ఆపేడు. కారు శబ్దానికి పెద్ద ఇంటిలోంచి కొందరు వాకిలిలోకి వచ్చేరు. విశ్వేశ్వరరావు ముసలాయన్ని కారులోంచి దింపుతుండే లోపల వాళ్లంతా కారు చుట్టూ మూగేరు.

"నమస్కారం చినబాబుగారూ" అంటూ నడివయస్సులోని మీసాలాయన అరుగు దిగుతూ విశ్వేశ్వరరావుని పలకరించాడు.

"నమస్కారం. ఆదేనా మీ ఇల్లు?" అన్నాడు విశ్వేశ్వరరావు ఆయనవైపు నడుస్తూ.

"చిత్తం చిత్తం. ఈవట్టమధ్యాహ్నం తమరిలా దయచేసేరేం?" అన్నాడాయన. జరిగిన సంగతంతా విన్నాడు. "మాకు చెప్పి వెళ్లేవందా?

మాలో ఎవరికి చెప్పింది చెప్మా? ఇంటివైపు తిరిగి "ఏమేవ్! నీతో ఏమేనా మధ్యాహ్నం ఇంటికి రానూ! ముసలాయన్ని జాగ్రత్త" అని శాంత చెప్పివెళ్లిందా?"

"లేదండి. నాతో చెప్పలేదే. ఒరే బుచ్చీ! మీలో ఎవరితోనైనా చెప్పిందేమిట్రా?"

"లేదమ్మా. అన్నయ్యతో చెప్పిందేమో?"

అన్నయ్య తాపీగా లోపలి గదిలోంచి వచ్చేడు. నల్లగా, పొట్టిగా ఉన్నాడు. మొఖం మీద అక్కడక్కడ స్ఫోటకం మచ్చలున్నాయి. మాసిన పంచ ఒకటి లుంగీగా కట్టుకున్నాడు. పైన చొక్కా లేదు. ఛాతిని పూర్తిగా ఆక్రమించుకున్న వెంట్రుకలు అతని పొట్టని కూడా వదిలి పెట్టలేదు. జుత్తు నాలుగు నెలలై మంగలి దగ్గరికి వెళ్లలేదు. దానికి ఒక సీసానూనె పట్టించి నొక్కి ఉంచేడు. ఎక్కువైపోయిన నూనె నుదురు మీద నుంచి చెంపల మీదుగా గడ్డందాకా పాకి, అక్కడ నుంచి కిందికి దిగే మార్గంలేక ఆగిపోయింది. నోట్లో ఖారా కిల్లీ ఒకటి దట్టించేడు.

"ఏమిట్రా ఈ గోలంతా నిద్రపోనీయకుండా?" అన్నాడు విశ్వేశ్వరరావు వైపు తీవ్రంగా చూస్తూ.

"ఒరేపెద్దవాడూ, శాంతగాని నీకు . . ."

"ఆ! చెప్పింది. చెబితే మనమేం దాని నౌఖర్లం అనుకుందేమిటి? నాకు లక్షపనులు. దీని తాతని చూస్తూ ఎవడు కూర్చుంటాడు?" విశ్వేశ్వరరావు వైపు మరో తీక్షణమైన చూపు విసిరి లోపలికి వెళ్లిపోయేడు.

ఒక నిముషం దాకా ఎవరికి ఏం మాట్లాడాలో తోచలేదు. విశ్వేశ్వరరావు శాంత ఇంటివేపు నడిచేడు. మీసాలాయన కాస్సేపు సందిగ్ధంలో పడి చివరికి విశ్వేశ్వరరావుని అనుసరించేడు. "కుర్ర వెధవ! బుద్ధీ జ్ఞానం లేదు. ఇలాగే ఆకతాయిగా వూరంతా తిరుగుతుంటాడు. తమరు వీడికేదో ఒక చిన్న ఉద్యోగం ఇప్పిస్తే బతికి పోతాను పిల్లలవాణ్ణి." అని విశ్వేశ్వరరావు వీపుతో చెప్పుకున్నాడు. విశ్వేశ్వరరావు దీనికి సమాధానం ఇవ్వలేదు. తిన్నగా ఇంట్లోకి అడుగుపెట్టేడు.

రెండు గదులూ, ఒక వంటిల్లూ ఉన్నాయి. వంటింటి అవతల ఒక రేకుషెడ్డు ఉంది. షెడ్డులో వండుకునే కర్రలూ, పిడకలూ, బొక్కిడబ్బాలూ ఉన్నాయి. వంటిల్లు చాలా శుభ్రంగా ఉంది. ఒక గదిలో రెండు నులక మంచాలున్నాయి. ఒక మంచం మీద తాతని పడుకోబెట్టేడు రామస్వామి. రెండో మంచం మీద కూర్చోబోయి, సిగ్గుపడి, మొదటి గదిలోకి వచ్చేసేడు విశ్వేశ్వరరావు. ఆ గదిలో రెండుకుర్ర కుర్చీలున్నాయి. మధ్యగా ఒక చిన్న టేబిలు ఉంది. గదిమూలను ఒకపాత పడకకుర్చీ చేరబడి ఉంది. దానికి పక్కగా ఒక కర్రబీరువా.

మామిడిచెట్టు నీడలోంచి చల్లనిగాలి గదిలోకి వీస్తోంది. విశ్వేశ్వరరావు గదంతా చూస్తూ ఒక కుర్చీని జేబురుమాలుతో దులిపి కూర్చున్నాడు. మీసాలాయన అన్నాడు: "ఏదో బీద వాళ్లం చినబాబూ! మా ఇళ్లన్నీ ఇలాగే ఉంటాయి."

"దాహం వేస్తోంది. కాసిని మంచినీళ్లిప్పిస్తారా?" అన్నాడు విశ్వేశ్వరరావు.

"మంచినీళ్లకేం భాగ్యం చినబాబూ! తమరికి అభ్యంతరం లేకపోతే చిటికలో కాఫీ చేయించి తీసుకు వస్తాను."

విశ్వేశ్వరరావు అభ్యంతరం చెప్పలేదు. చిన్న నవ్వు మీసాలాయన వైపు విసిరి వూరుకున్నాడు.

• • •

సాయంత్రం ఇంటికి వచ్చిన శాంత గుమ్మం ముందు కారు చూసి ఆశ్చర్యపోయింది. చావడిలో చిట్లపేకతో పేషెన్స్ ఆట ఒక్కడూ ఆడుకుంటున్నాడు విశ్వేశ్వరరావు. "మీరింకా ఇక్కడే ఉన్నారా?" అంది.

"ఏం? ఉండకూడదా?" అన్నాడతను.

ఆమె తికమకలో పడింది. కాస్సేపు ఎవరూ మాట్లాడలేదు.

"ఇవాళ ఏం పేపరు?" అన్నాడు.

"లెక్కలూ, గ్రూపూ".

"పేపర్లేవీ ?"

ఆమె అందించింది. పేపర్లు చూస్తూ "ఎలా ఆన్సరు చేసేరు ?" అన్నాడు.

"బాగానే చేసేను. ఈ పేపర్లలో పాసయి పోతాను."

"మరెందులో ఫెయిలవుతారు ?"

ఈ అనూహ్యమైన హాస్యానికి ఆమె నవ్వింది.

"అబ్బే నేను ఎందులోనూ ఫెయిలవనండీ" అంది ధీమాతో. మరికాస్సేపు ఇబ్బందైన నిశ్శబ్దం.

"సరే నాతో ఇలా బాతాఖానీ వేస్తుంటే మీపనులెలా అవుతాయి ? వస్తా." అంటూ లేచేడు. పేకముక్కలన్నీ జమ చేసి జేబులో పెట్టుకున్నాడు. అతడు గుమ్మం దాకా వెళ్లిన తర్వాత "కాఫీ తాగి వెళ్లండి" అన్నదామె సందేహిస్తూ. వెళుతున్నవాడు తక్కున ఆగేడు.

"నాకు ఆకలి వేస్తోంది. కాఫీతో సరిపుచ్చుకోను" అన్నాడు.

"అలాగే కానివ్వండి. కూర్చోండి వస్తాను" అంటూ లోనికి పోయింది. పత్తుగా, పొడుగ్గా ఉండే ఆమె జడమూ అది తాకే భాగాల్నీ చూస్తూ నిల్చున్నాడతను.

ఒక అరగంటలో ఫలహారం, కాఫీ తీసుకొచ్చింది. ఫలహారాన్ని పూర్తిచేసి కాఫీ తాగుతూ "మీ తాత చాలా అదృష్టవంతుడు" అన్నాడు.

"ఏం ?" "ఇటువంటి ఫలహారాలూ, కాఫీ రోజూ తీసుకుంటున్నాడంటే మరి అదృష్టవంతుడు కాడూ ?"

"బాగుంది. ఎదుటి మనిషిని వూరికే పొగడడం బాగా అలవాటు చేసుకున్నట్టున్నారు." అంది కళ్ళు తిప్పుతూ. అతననుకున్నాడు:

"ఈమె కళ్లు ఎంత బాగా తిప్పుతుంది"? అని కాఫీ మరికొంచెం చప్పరించి

"కాఫీగుండ ఎక్కడ కొంటున్నారు ? వాసన చాలా బాగుంది." అన్నాడు.

"ఏమో! నాకు తెలీదు. గణపతి తెస్తూంటాడు."

"గణపతి ఎవరు ?"

"పక్కింటి వాళ్లబ్బాయి."

"ఓహో! నల్లగా, పొట్టిగా, స్ఫోటకం మచ్చలూ, మూవె జిడ్డూ . . . ."

"ఆగండాగండి. వాడే. వాడే" అంది పకపక నవ్వుతూ.

"మీతాతని కాస్తకనిపెట్టి ఉండమంటే ఉండనివాడు మీకు బజారుకి వెళ్లి కాఫీగుండ తెచ్చి ఇస్తున్నాడూ ? ఆశ్చర్యంగా ఉందే!"

"ఇవాళ ఏదో పనిమీద వెళ్లి ఉంటాడు."

"ఏదో పనికాదు. లక్షపనులన్నాడు వాళ్ల నాన్నతో."

ఆమె మళ్లీ నవ్వింది. "వాడి పనులు నాకు తెలీదూ ? ఎక్కడైనా పెళ్లిళ్లయితే వాళ్లకి పందిళ్లు వేయడానికి, బాజా బజంత్రీలు ఏర్పాటు చేయడానికి సిద్ధం. ఎక్కడేనా హరికథ కాని, బుర్రకథ కాని అవుతే సరాసరి వాళ్లవిడిదికి పోయి అక్కడ బాతాఖానీ వేస్తాడు. ఏదైనా నాటకం ట్రూపు వూళ్లోకివస్తే వాళ్లకి కాఫీ, ఫలహారాలు అందించడానికి తయారయి పోతాడు."

"ఈపనులకి అవతలి వాళ్లేమైనా ముట్ట చెబుతూ ఉంటారా ?"

"అబ్బే. అలా అయితే వాళ్లనాన్నకి ఈ పాట్లన్నీ ఎందుకు ? వీడికి దక్కేవి కాఫీనీళ్లూ, వీపు నిమిరించుకోడం, నాలుగు పొగడ్తలూ!"

లోపలి నుంచి ముసలాయన మూలుగు వినిపించింది.

"అదేమిటి మీతాత మూలుగుతున్నాడు ?" అన్నాడతను.

"అబ్బే. అది మామూలే. అస్తమానం మూలుగుతూనే ఉంటాడు.

ఎప్పుడూ ఏదో కావాలంటూ ఉంటాడు. నాప్రాణం కొరుక్కుతింటున్నాడు." అంది విసుగ్గా. విశ్వేశ్వరరావు ఆమెవైపు విచారపూర్వకంగా చూసేడు.

"వయసుమళ్లిన వాళ్లంతా అంతే. చిన్న పిల్లలలాగు ప్రవర్తిస్తారు. వాళ్లతో మనం విసుక్కుంటే ఎలా ?" అన్నాడు.

"అలా కుర్చీలో కూర్చొని కబుర్లుచెప్పడానికేం పోయింది లెండి. మా తాతతో రెండురోజులుండండి. తెలుస్తుంది. మూడోనాడు పిచ్చెత్తి పారిపోతారు".

"అయితే పందెం వేస్తారా ?"

ఆమె గాభరా పడింది. "అబ్బే. ఏదో మాట వరసకన్నాను. నాకెలాగూ తప్పదు. మీకెందుకండీ ఆ శ్రమ ?" అంది.

ముసలాయన మళ్లీ మూలిగేడు. ఈసారు విశ్వేశ్వరరావు లేచి పక్కగదిలోకి వెళ్లేడు. "ఏమండోయ్! ఇతడికి జ్వరం వచ్చినట్టుంది" అన్నాడు లోపలినుంచి.

"మధ్యాహ్నం ఎండలో తిరిగేడు కదూ! కాస్త వళ్లు వేడిగా ఉండి ఉంటుంది." అంది శాంత ఇక్కడినుంచి.

"లేదండీ. నిజంగానే జ్వరం వచ్చింది. ఒళ్లు మరుగుతూంది"

శాంత విధిగా లేచింది. లోపలి గదిలోకి వెళ్లింది. ముసలాయన నదుటిమీద చెయ్యి వేసింది. "అవునండోయ్. కాస్త జ్వరం తగిలినట్టుంది" అంది.

"ఇప్పుడేం చేస్తారు ?"

"చెయ్యడానికేముంది ? రాత్రికి కాస్త బాధపడతాడు. రేపటికి అదే తగ్గుతుంది."

విశ్వేశ్వరరావుకి కొంచెం కోపం వచ్చింది.

"ఇలా చేసి అతడి ప్రాణం మీదికి తీసుకొస్తారు కాబోలు. మా డాక్టరుని తీసుకొస్తానుండండి" అంటూ బయలుదేరేడు.

"మేం పేదవాళ్లం. డాక్టరు ఫీజు ఎలా ఇస్తాం ?" అంది.

"డాక్టరు ఫీజు నిమ్మల్ని ఎవడడిగేడు ?" విశ్వేశ్వరరావు కారులో వెళ్లిపోయేడు. తన అరుగుమీద కూర్చున్న మీసాలాయన తాపీగా శాంత ఇంటికి వచ్చేడు.

"అమ్మడూ, ఏమంటాడు చినబాబు ?" అన్నాడు శాంతతో.

"ఎవరండీ అతను ?" అంది.

"నీకింకా చెప్పలేదూ ? మా ప్రొప్రైటరు గారి రెండో అబ్బాయి."

"ఏం చేస్తున్నారు ?"

"ఏం చేస్తున్నాడా ? మాగణపతికేం ఉద్యోగమో, అతనికీ అదే ఉద్యోగం. అయితే గొప్పవాడు కారులో వూరిమీద తిరుగుతే అది చాలా హుందాగా కనిపిస్తుంది. అదే బీదవాడు చేస్తే పోరంబోకు అంటారంతా."

"ఏమేనా చదువుకున్నారా ?"

మీసాలాయనకి దీనికి సమాధానం చెప్పడం కష్టంగానే ఉంది.

"ఆ! ఏదో బి. ఏ. ఆనర్సు పాసయేడులే. అయినా ఇవాళా రేపూ బి.ఏ. పాసుకాని వాడెవడు?" అన్నాడు.

"చాలా గౌరవగల మనిషిలాగున్నాడు. ఇట్టే స్నేహం కలిపేసేడు నాతో ఏవేవో మాట్లాడి."

మీసాలాయన తమాషాగా నవ్వేడు.


"అమ్మడూ! ఆ గౌరవ మనిషిది కాదు." డబ్బూ, డబ్బుది . . . . మీతాత ఇవాళ కొంచెం ఎక్కువ మూలుగుతున్నట్టున్నాడు. ఏమిటి సంగతి ?"

"కాస్తజ్వరం వచ్చినట్టుందండీ. అతను డాక్టర్ని తీసుకొస్తానని వెళ్లేరు,."

"గొప్పవాడికి మనవంటివారి మీద దయ కలిగిందంటే ఏదో విశేషం ఉందన్న మాటే అదృష్టవంతుడు మీ తాత."

తాతకి ఒక ఇంజెక్షన్ పొడిచి, తలమీద తడిగుడ్డ వేయించి ఒక మందుసీసా, కొన్నిమాత్రల పొట్లాలు ఇచ్చి కారెక్కేడు డాక్టరు, రావు కూడా కారెక్కుతూ ఏదో జ్ఞాపకం వచ్చి "అన్నట్టు కృష్ణమూర్తిగారూ, మీ అబ్బాయికి ఏదో ఉద్యోగం ఇప్పించమన్నారు కదూ ? మన గారేజీలో క్లీనరు పని ఖాళీగా ఉంది. అది చేస్తాడేమో కనుక్కోండి. జీతం 50 రూపాయలిప్పిస్తాను" అన్నాడు మీసాలాయనతో. మీసాలాయన ఇంటి గది గుమ్మం దగ్గర ఉన్న ఒక పొట్టినీడ, చప్పున గదిలోకి మాయమైపోయింది. కృష్ణమూర్తిగారు "ఒరే గణపతీ! ఇలా రా" అన్నారు. ఎవరూ రాలేదు. 'విన్నేరా ? ఒకసారి ఇలా రా.' అన్నాడు తను మళ్లీ. కాస్సేపటికి అతని ఆఖరి కొడుకు బయటికి వచ్చి 'అన్నయ్య ఇంట్లో లేడుట నాన్నా" అన్నాడు బిత్తరగా గదివైపు చూస్తూ. విశ్వేశ్వరరావు కారులో కూర్చున్నాడు. "వస్తానండీ" అన్నాడు కృష్ణమూర్తినీ, శాంతమూ కలుపుతూ. కారు వెళ్లిపోయింది. మీసాలాయన కొడుకుని తిట్టుకుంటూ ఇంట్లోకి పోయేడు. శాంత మాత్రం కారు వెళ్లినవైపు చూస్తూ, చాలాసేపు వాకిలిలో అలానే నిల్చుండి పోయింది.

"అలా నిల్చుని ఊరికే ఏమిటి చూస్తు



# వడవల ప్లాటుఫారం

—వి. జె. అనంతకుమార్

స్నాన్ ?'' అన్నాడు విశ్వేశ్వరరావు శాంతతో.

''వెన్నెలలో ఈ చల్లదనం ఎలా వచ్చిందా అని ఆలోచిస్తున్నాను.'' అంది శాంత ఆకాశంలోని నిండు చందమామని చూస్తూ.

''నేను చెప్పనా ?'' అన్నాడు.

''చెప్పండి.''

''ఆ చల్లదనం వెన్నెలదికాదు. నీది. నువ్వెక్కడుంటే అక్కడ చల్లగా, ప్రశాంతంగా ఉంటుంది.''

''ఓహో! మళ్లీ ప్రారంభించేరూ నన్ను పొగడడం ?'' అంది కళ్లు తిప్పుతూ ఆమె.

''శాంతా! నాకో చిన్న ఉపకారం చేసిపెడతావూ ?''

''ఏమిటో ?''

''అలా ఎప్పుడూ కళ్లుతిప్పుతూ ఉండు. చాలా అందంగా ఉంటుంది నీ ముఖం అలా చేస్తే.''

శాంత చాలా సిగ్గుపడింది. సిగ్గుతో ఎరుపెక్కిన ఆమె ముఖం ఇంకా బాగుంది విశ్వేశ్వరరావుకి. మామిడిచెట్టు నీడలో వాలుకుర్చీలో కూర్చున్నాడతను. దగ్గరలో, అరుగువక్కనున్న స్తంభానికి చేరబడి నిల్చున్నదామె. పొద్దున్న తలంటుకున్న జుత్తుకి నూనె రాయకపోవడం వేత ముంగురులు విచ్చలవిడిగా ఆమె నుదుటిమీద ఆడుకుంటున్నాయి. మధ్య మధ్య ఆమె చేతితో వాటిని మీదకెగదోస్తోంది. అప్పుడామె చేతిగాజులు గలగలమని శబ్దం చేస్తూ అతని చెవిలో గిలిగింతలు పెడుతున్నాయి. దూరాన ఉన్న తూర్పుకనుమల శిఖరాలమీద తెల్లని మేఘాలు విశ్రాంతి తీసుకుంటున్నాయి. ఆ వెన్నెల మెరుగులో అవి మంచుతో కప్పబడి పర్వతాల్లా ఉన్నాయి.

''ఈరోజుతో మీ పరీక్షలన్నీ అయిపోయినట్టేనా?'' అన్నాడతను ఆ దూరపు కొండల్ని చూస్తూ.

''ఆహా. అయిపోయినట్టే.''

''తర్వాత కార్యక్రమం ఏమిటి? కాలేజీలో చేరతావా?''

''ఊహు! కాలేజీలో చదవడానికి డబ్బెం డొద్దూ?''

''డబ్బు నేను పెడతాను. చదువుతావా?''

''చదవను.''

''ఏం?''

ఆమె వెంటనే జవాబు చెప్పలేదు. తర్వాత తాపీగా అంది. ''మీకిప్పటికే చాలా ఋణపడి ఉన్నాం. మీరు ఆదుకోకపోతే మా తాత ఏమయ్యేవాడు? ఏదో మామూలు జ్వరం ఇలా వచ్చి అలా పోతుందనుకున్నానుగాని ఇన్నిరోజులు నిల్చిపోతుందని నేననుకోలేదు. నేనింట్లో ఉన్నా లేకపోయినా, మీరన్నివేళలా మా తాత దగ్గరుండి మందులలా పోస్తే బతికేడు. లేకపోతే ఏమయ్యేవాడో! నా పరీక్ష కూడా పోను.'' ఆమె గొంతుక బొంగురుపోయింది. చీర కొంగుతో కళ్లు ఒత్తుకుంది. ఆ కళ్లని తనచేతి రుమాలుతో తుడవాలని ఉంది అతనికి.

''గొప్పవాళ్ళ మనస్తత్వాలు చాలా సంకుచితంగా వుంటా యనుకున్నాను. మీవంటివాళ్ళుకూడా వాళ్ళలో వున్నారని నాకు తెలీదు. కొన్ని రోజుల క్రిందట మీరూ, కృష్ణమూర్తిగారూ, ''మా తాత చాలా అదృష్టవంతు'' డన్నారు. ఇప్పుడు నే నంటున్నాను.'' 'మా తాత చాలా అదృష్టవంతు డని.'' అతడు మొట్టమొదట మిమ్మల్ని కలిసిన వేళా విశేషమో!''

''ఎంతసేపూ నువ్వే మాట్లాడతావా ? నన్ను కూడా మాట్లాడనిస్తావా ?''

''వద్దు. ఇవాళ మీరలా కూర్చోండి. నే నేదో వాగుతుంటాను. వింటూండండి.''

''సరే ముందా గుమ్మంమీద కూర్చో. నువ్వలా వూరికే నిల్చుంటే నా కాళ్ళు పీకుతున్నాయి.''

''చినబాబూ!'' అన్నాడు లోపలనుండి ముసలాయన. విశ్వేశ్వరరావు చప్పున లేచి, లోనికి వెళ్ళాడు. శాంత అరుగుమీద కూర్చుని అరచేతుల్లో ముఖాన్ని ఆన్చింది. అయిదు నిముషాల తరువాత, వచ్చి కూర్చున్నాడతను.

''చూసేరా. ఇప్పుడు నన్ను పిలవటం కూడా మానేసేడు మా తాత. ఏ అవసరం వచ్చినా 'చినబాబూ!' అంటున్నాడు.'' అన్నదామె.

''పోనీ, నీకూ మంచిదేగా. నీ భారం సగం తగ్గింది. నమ్ముతావో, నమ్మవో నీతాతని రోజు కొకసారైనా చూస్తేనేకాని నాకు తోచదు. ఆనాటి మధ్యాహ్నం జరిగిన సంఘటన నా కళ్ళల్లో ఎప్పుడూ ఉంటుంది. ఎండ పెళపెళలాడుతూ ఉంది. రోడ్డుమీద పిట్టయినా వాలటం లేదు. మీ తాత ఒక్కడూ అలా నడువలేక, నడువలేక ఆయాసపడుతూ, నేలమీద కూలబడి పోయాడు.

అతను బీదవాడు కాబట్టి అలా అవస్థలు పడాల్సి వచ్చింది. అదే గొప్పవాడైతే అలా జరిగేదా ? అప్పుడే అనుకున్నాను. ''ఈ తాతాగారి బాధ్యత నేను వహిస్తాను' అని. తర్వాత డ్రైవరు చెప్పాడు. అతనికి నువ్వు తప్ప మరెవరూ లేరని. దానితో నానిశ్చయం మరింత గట్టిపడింది. నాకా ప్రస్తుతం ఏమీ పనిలేదు. ఈయనకి సంరక్షణ చెయ్యడంలో నా ఆస్తి ఏమీ తరిగిపోదు. నాకూ [illegible] పోతుంది. నా జీవితంలో ఇదో అధ్యాయం. జన్మలంటూ ఉన్నాయో, లేదో నాకు తెలీదుగాని ఒకవేళ ఉంటే ఇతనికి ఈ జన్మలో సేవ చేసినందుకు వచ్చేజన్మలో ఇంతకన్నా మంచిస్థితిలో పుడతానేమో !

''ఎంత ఆశండీ మీకు ? మావంటి వాళ్ళంతా ఈ పూటకుంటే రెండోపూటకెలా అని అవస్థలు పడుతూంటే మీవంటి శ్రీమంతులు ఇంకా ఎక్కడికో పైపైకి పోతామంటారు. ఇది ధర్మమేనా ?''

''శాంతా ! ఒకమాట చెబుతాను విను. 'మావంటివాళ్ళం' అన్నావు. అంటే బీదవాళ్ళం అని నీ అర్థం. కాని బీదవాళ్ళలో రెండురకాలున్నారు. మొదటిరకం అదృష్టంలేక, అవకాశాలులేక బీదరికంలో కొట్టుకునేవారు. రెండోరకం పైకి వెళ్ళడానికి నిచ్చెన వేసినా, దాన్ని తన్నేసి, మీదకి పూరికే చూచేవారు. మొదటి తరగతి మనుష్యుల్ని ఎవరూ మీదికి తీసుకురాలేరు. రెండోరకం మనుషులను గురించే నా చింత. వాళ్ళా నిచ్చెనని ఉపయోగించుకుంటే వాళ్ళుమాత్రం పైకెందుకు వెళ్ళలేరు ?''

''అయితే, నే నే తరగతికి చెందుతాం ?

ఆమె ఈ ప్రశ్న అడుగుతుందని అతను అనుకోలేదు. జవాబు చెప్పడానికి సంశయించేడు. ఆమె వైపు చూస్తూ తాపీగా నిశ్చలంగా అన్నాడు. 'ఆ ప్రశ్నకి సమాధానం చెప్పడానికి నే నెవణ్ణి ? దానికి జవాబు నీలో వుంది.'

ఆ రోజునుంచి ఆమె అతనితో మాట్లాడడానికి బిడియపడేది. అతనికి ఎప్పుడూ ఏదో ఆలోచిస్తున్నట్లు కనిపించేది. ఆమె ముఖంలో ఒక ముగ్ధత్వం వచ్చేసింది. ఈ మార్పులన్నీ గమనిస్తున్నాడతను. తాతగారి సేవ మాత్రం రోజూ చేస్తూండేవాడు. ముసలాయనకి శాంతమీదకన్నా, విశ్వేశ్వరరావు మీది మమకారం లావయింది. ఏనాడైనా విశ్వేశ్వరరావు రావడం ఆలస్యం చేస్తే, గింజుకునేవాడు. అతడు రాగానే సూర్యుణ్ణి చూచిన పద్మంలా వికసించేది ముసలాయన ముఖం. విశ్వేశ్వరరావు తాతకి ఒక మెత్తని పరుపు, దిండు చేయించాడు. ఒకరోజు యిద్దరూ ఒకరి నొకరు చూసి నవ్వుకుంటూ ఇంటి ఆవరణలో పచార్లు చేసేవారు. విశ్వేశ్వరరావు తాతని మాటలతో కూడా ఉత్సాహపరచడానికి ప్రయత్నం చేసేడు. కాని అతడికి బ్రహ్మచెముడవటం మూలాన్ని ఆ ప్రయత్నం నుండి విరమించుకున్నాడు. ప్రతిరోజూ నారింజ, బత్తాయి పళ్ళు తీసుకొచ్చి వాటిరసం ముసలాయన చేత తాగించేవాడు. శాంత తాతని అశ్రద్ధ చేస్తూందని రావు చేత రెండుమూడుసార్లు గట్టిగా చీవాట్లు తిన్నది. ఒకనాడామె ''మీ ఋణం ఎలా తీర్చుకునేది ?'' అంది.

''నేను మీ తాతని ఎలా చూసుకుంటానో నువ్వూ అలానే చూసుకో. నా ఋణం దానంతటదే తీరుతుంది.'' అన్నాడతను.

కాలెండరు కాగితం ఒకటి చిరిగి మళ్ళీ పౌర్ణమి రాత్రి వచ్చింది. అదే వాలుకుర్చీలో విశ్వేశ్వరరావు అలాగే కూర్చున్నాడు. గుమ్మంలో శాంత కూర్చున్నది. చాలాసేపు ఇద్దరూ ఏవేవో మాట్లాడుకున్నారు. కాని ఆ సంభాషణ అంతా చాలావరకు అర్థరహితంగా, అసందర్భంగా సాగింది. చంద్రుడు బాగా పైకి ఎగబాకిన తరువాత రావు లేచాడు.

''చాలా పొద్దుపోయినట్లుంది. వస్తాను'' అన్నాడు. ఆమె కూడా లేచి అతడికి దగ్గరగా నడిచింది.

''మీరు గత పున్నమినాడు చెప్పిన మాటల గురించి ఇన్ని రోజులూ ఆలోచించి, ఇవాళ ఓ నిశ్చయానికొచ్చానండీ'' అంది నవ్వుతూ. అతని గుండె చాలా వేగంగా కొట్టుకోవడం ప్రారంభించింది.

''ఏమిటది ?'' అన్నాడు వణుకుతున్న గొంతుకతో.

''రేపురాత్రి సరిగ్గా పదిగంటలకు రండి చెప్తాను'' అని ఒక్క పరుగులో ఇంట్లోకి పోయి తలుపు వేసేసుకుంది.

మర్నాడు రాత్రి తొమ్మిదిగంటల సమయం. భోజనం పూర్తిచేసి, తనగది బయట వాలుకుర్చీలో తాంబూలం వేసుకుని నములుతూ కూర్చున్నాడు విశ్వేశ్వరరావు తండ్రి. దగ్గరలో చేతులు కట్టుకుని రామస్వామి, కృష్ణమూర్తి నిల్చుని వున్నారు.

''అయితే, యింతవరకూ నాకీ సంగతి మీ రెందుకు చెప్పలేదు ?'' అంటున్నాడు విశ్వేశ్వరరావు తండ్రి కృష్ణమూర్తితో.

''ఏదైనా సంగతి వుంటేగదటండీ మీతో చెప్పడం ? మీ అబ్బాయిగారు మా ఇంటికి వచ్చిన మొదటిరోజే ఆ ముసలాడికి జబ్బు చేసింది. అప్పటినుంచీ చినబాబు అతడికి రాత్రీ, పగలూ, మందులిప్పించి, తను స్వయంగా దగ్గరుండి అతడికి అన్ని సదుపాయాలూ చేసి, మృత్యుముఖంలో ఉన్నవాడిని బయటికి లాగేరు.''

''అదే. ఆ సంగతే నాకు ఎందుకు చెప్పలేదా అని''

''చెప్పడానికేముంది బాబూ ! చినబాబుగారి దయా, దాతృత్వం ఈ వూర్లో తెలియనిదెవరికి? అతనిది జాలిగుండె. ఎవరైనా కష్టాలలోవుంటే చూడలేరు. ఆ ముసలాయనకు ఎటు నైపూ ఎవరూ లేరు ఒక్కమనుమరాలు తప్ప. ఆమె తండ్రి ఆమెకు వదిలిపోయిన ఇమ్మారెప్పు సొమ్ముతో ఇద్దరూ ఎలాగో కాలక్షేపం చేస్తున్నారాయె. చినబాబుగారి దృష్టిలో వాళ్ళు పడగానే ఆయన ఆదుకున్నారు. అంతెందుకు సార్ ! ఆమధ్య బలరామయ్యగారి కుటుంబం తిండికిలేక కటకటలాడిపోతూంటే ఆయన కూతురు మెట్రిక్ పాసుకాకపోయినా, ఆమెకి అర్బను బ్యాంకులో ఉద్యోగం వేయించి, ఆ కుటుంబానికో దారి చూపించేరు గదండీ చినబాబు !''

''అయితే, ఆ అమ్మాయికీ, మా వాడికీ మధ్య ఏమీ లేదంటారు !''

''రామరామ! నేనలా అనుకోనండి. వాళ్ళిద్దరూ అప్పుడప్పుడూ ఆరుబయట ఏదో బాతాఖానీ వెయ్యటమే తప్ప మరేమీ లేదండీ! మా వీధో దొమ్మరివీధి లాంటిది. అందరూ అదుగో పులి అంటే, ఇదుగో తోక అనే రకం. ఎవరైనా మొగ, ఆడ మాట్లాడుకుంటే చాలు. ఆ మర్నాడు లోపల వాళ్ళిద్దరికీ సంబంధం కలిపి, పెళ్ళిచేసేసి, ఆ అమ్మాయి అత్తారింటికికూడా వెళ్ళిపోయిందని పుకార్లు పుట్టించే రకం. అలాంటివాళ్ళు కూడా చినబాబువిషయంలో ఏమీ [illegible] లేదండి! ముసలాయనమీద ఆయనకి జాలి కలగటం చాలా అదృష్టవంతుడంటున్నారండీ. అమ్మాయి కూడ నిప్పువంటి పిల్ల బాబూ !''

''సరే. మీరు వెళ్ళండి. నువ్వుండవోయ్ రామస్వామీ!''

కృష్ణమూర్తిగారు వెళ్ళిపోయారు. రామస్వామి కాళ్ళు వణుకుతున్నాయి.

''ఇప్పుడు చెప్పు. వివరాలు నా కనవసరం. టూకీగా నాకు కావలసిన జవాబు చెప్పు.''

రామస్వామి సకిలించి గొంతుక సరిచేసుకున్నాడు.

''మొదటిరోజు ఇంటికొస్తుంటే నన్నడిగేరండి. ఆ అమ్మాయి ఎలాంటిదిరా? అని. 'నిప్పులాటి పిల్లబాబూ! ఇదివరకు ఎంతోమంది కుర్రాళ్ళు ఆమెని చెడుపుదామని చూసేరు. కాని ఆమె లొంగలేదు. ఒకరిద్దరు ఆమెచేత తన్నులు కూడా తిన్నారు.' అని చెప్పేను బాబూ''.

''ఈ ముసలాడికి మావాడు సేవ చెయ్యడం ప్రారంభించి ఎన్నాళ్లయింది?''

''నెలా నెలపదిహేను రోజులవుతుందండీ.''

''వూ! అమ్మాయి ఎలా వుంటుంది?''

''కొంచెం పొట్టిగాని, చాలా అందంగా ఉంటుందండీ! దబ్బపండులాంటి రంగు, పెద్ద కళ్ళు, బోలెడు జుత్తూ ... ...''

''అవు. చాలులే! వీళ్లిద్దరి మధ్యా వ్యవహారం ఎంతవరకు వచ్చింది?''

''ఇంతవరకు ఏమీ లేదండి.''

''ఇకమీదట?''

రామస్వామి కాస్సేపు తటపటాయించేడు.

''అబ్బాయిగార్ని ఆవిడ ఈరోజు రాత్రి పది గంటలకి వాళ్ల ఇంటికాడికి రమ్మన్నారండి.''

ఒక నిముషం నిశ్శబ్దం.

''సరే నువ్వు వెళ్ళు.'' రామస్వామి వెళ్లిపోయేడు.

''విన్నావా?'' అన్నాడాయన గదివైపు ముఖం తిప్పి. గదిలో గాజుల చప్పుడైంది.

(తరువాయి 42వ పేజీ

(21 వ పేజీ తరువాయి)

"నీకొడుకు రోజురోజుకీ మంచి ప్రయోజకుడవుతున్నాడు. చివరకి వీడు నాచేత అనాధాశ్రయం కట్టిస్తాడేమో! ఆ బలరామయ్యగారి కూతురుతో వీడు జరిపిన తతంగం మాపు చేయించేసరికి నాతల ప్రాణం తోకకొచ్చింది. అది జరిగి ఇంకా రెండు నెలలైనా కాలేదు. మళ్లీ మరో వ్యవహారం ప్రారంభం!"

"ఎందుకండీ అలా గాభరాపడతారూ? ఏమీ లేదన్నాడుగా మన పెద్దగుమస్తా?" అన్నదాయన భార్య గదిలో నుంచి వరండా మీదకి వస్తూ.

"వాడో వెర్రి పీనుగ. వాడికేం తెలుసు మన సుపుత్రుడి సంగతి? ఆ అమ్మాయి మామూలు పద్ధతులతో లొంగే రకంకాదని తెలుసుకున్నాడు. ప్లేటు మార్చేడు. ఆ పిచ్చిపిల్ల వీడికి తన తాత మీద ఏమిటో అభిమానముందని భ్రమ పడి ఉంటుంది. వీడికి బాగా చనువిచ్చింది."

"అయితే మన అబ్బాయి తాతకోసంకాక ఆ అమ్మాయికోసం అక్కడికి వెళుతున్నాడంటారా?

"అందుకు సందేహమా?"

ఆమె ఏదో ఆలోచిస్తూ అంది. "అమ్మాయి చాలా అందంగా ఉంటుందని డ్రైవరు అంటున్నాడు. నిప్పులాంటి మనిషి అన్నాడు."

"మళ్లీ నువ్వు పగటికలలు కనడం ప్రారంభిస్తున్నావు."

"లేదండి. ఈమారు నిజంగా మనవాడు ఈ అమ్మాయిని ప్రేమిస్తున్నాడేమో! నా అదృష్టం బాగుండి, మన ఇంటికో చక్కనిచుక్క కోడలుగా వస్తుందేమో!"

"సరే. మనిద్దరిమధ్యా ఈ ఘర్షణ ఎందుకు? వాడికే కబురు పెడతాను. నీకోరిక వాడికే తెలియచేసుకో" అన్నాడాయన.

విశ్వేశ్వరరావు తల్లి ఒంటరిగా ఉంటుందనుకున్నాడు కాని, తండ్రినికూడా అక్కడ చూసి కొంచెం గతుక్కుమన్నాడు.

"హలో డాడీ!" అన్నాడు. ఆయన కొడుకుతో మాట్లాడలేదు.

"బాబూ! ఈరాత్రి ఎక్కడికి బయలుదేరుతున్నావు?" అని అడిగింది తల్లి.

"నాన్నకు. అడిగేదేదో సూటిగా అడుగు. నాకు నిద్రవస్తోంది" అన్నాడు తండ్రి ఆమెతో. ఆమె కోపంగా భర్తవైపోకసారి చూసి మళ్లీ కొడుకువైపు తిరిగింది.

"మన కృష్ణమూర్తిగారి ఇంట్లో శాంత అని ఓ అమ్మాయి ఉందిట. పిల్ల చాలా మంచిదట. అందంగా కూడా ఉంటుందట. మవు కూడా చూసేవు అని ఆయన అంటున్నాడు" కాస్సేపు నసిగి, మళ్లీ.—

"నీకా అమ్మాయి నచ్చితే ఈ వైశాఖమాసంలోనే ముహూర్తాలున్నాయి" అంది.

"ముహూర్తాలున్నాయని నాకు తెలుసు. ఈ పూరినిండా అలాంటి దరిద్రులెందరో నన్ను పెళ్లిచేసుకోడానికి సిద్ధంగా ఉన్నారనికూడా నాకు తెలుసు. మధ్య నువ్వెందుకు తొందరపడతావమ్మా? నాకు నచ్చిన సంబంధం వచ్చినప్పుడు నేనే నీదగ్గరకి వచ్చి "అమ్మా నాకీపిల్ల నచ్చింది ముహూర్తం పెట్టించు" అని అంటాను. అప్పుడు చేద్దువుగాని నా పెళ్లి."

"చూడు బాబూ! నీ ప్రవర్తన నాకేమీ బాగులేదు. ఆ అమ్మాయి చాలా బీదఇంటి పిల్ల అని విన్నాను. దాని జీవితాన్ని నాశనం చెయ్యక ఆమె నీకు నచ్చిందంటావ్? హాయిగా ఆమెని పెళ్లిచేసుకో! సుఖపడు. నచ్చలేదంటావ్? ఆమె జోలికి వెళ్లకు."

"పెళ్లో అంటావుగాని నాకెవరిని పెళ్లి చెయ్యాలోకూడా నీకు తెలీదు. మన తాహతెంత? దాని తాహతెంత? నేనా ముష్టిపిల్ల నెలా పెళ్లి చేసుకుంటాను?"

"మరయితే ఆముష్టిపిల్ల ఇంటిచుట్టూ గత వెలపదిహేనురోజులాయి ఎందుకు తిరుగుతున్నావ్?"

విశ్వేశ్వరరావు నవ్వేడు: "చిన్నపిల్లల ప్రశ్నలు వేయకమ్మా. నాకు పనుంది. వెళతాను. నాన్నగారికి కూడా నిద్రవస్తోంది. గుడ్‌నైట్! గుడ్‌నైట్ డాడీ!"

"గుడ్‌నైట్ మై బోయ్!"

విశ్వేశ్వరరావు వెళ్లిపోయేడు. తల్లి కళ్లలో నీళ్లు పొంగేయి. కోపంగా గొణుక్కున్నదామె. "ఆ తండ్రికి కొడుకు!మరోలా ఎలా ఉంటాడు?" తండ్రి సగర్వంగా నవ్వుకుని, మీసాలొకసారి దువ్వుకున్నాడు.

• • •

సరిగ్గా పదిగంటలకి విశ్వేశ్వరరావు శాంత ఇంటి గేటుదగ్గర ఉన్నాడు. ఆకాశంలోని చందమామని చూసి కన్నుగీటేడు. కాంపౌండు దాటి లోపలికి వస్తుంటే గేటు 'కిర్రు' మంది. 'ఉస్! నిశ్శబ్దం' అన్నాడు గేటుతో ముక్కుమీద వేలుంచుతూ. చొక్కాకి రాసిన సెంటుని జోరుగా పీల్చుకొంటోంది అతణ్ణి తాకుతూపోతున్న గాలి. శాంత ఇంటితలుపు చారవేసి ఉంది. క్రాపింగుని జేబులోని దువ్వెనతో దువ్వుకొని, జేబురుమాలుతో మొఖం తుడుచుకొని "శాంతా!" అన్నాడు మెల్లగా. లోనించి జవాబు రాలేదు. కాస్సేపుండి కొంచెం గొంతుక పెంచింది. "శాంతా!" అన్నాడు మళ్లీ. దానికీ జవాబు రాలేదు. గదిలో దీపం వెలుగుతోంది. వీధితలుపు తోసి లోపలికి ప్రవేశించేడు. తలుపు గడియ్య గుర్తించలేకపోయాను. మీరు నా కళ్లు విప్పేరు. వేశాడు. గదిలో ఒకమూల, తన మంచంమీద గుర్రుపెడుతూ నిద్రపోతున్నాడు తాత. శాంత మంచంమీద ఒక చీటీ ఉంది. చీటీ ఎగిరిపోకుండా దానిమీద రాయి ఒకటి ఉంది. వణుకుతున్న చేతులతో చీటీ విప్పేడు.

విశ్వేశ్వరరావుగారికి,

నమస్కారం. మీరానాటి రాత్రి నాతో అన్నారు: "నిచ్చెన ఉన్నా దాన్ని ఉపయోగించుకోని దరిద్రులున్నారీ ప్రపంచంలో" అని. చాలా విలువైన మాటలవి. మీరే నా నిచ్చెన. మీరు నా సన్నిధిలో ఇన్నిరోజులున్నా ఆవిషయాన్ని నేను జీవితంలో ఎన్నో తియ్యని కలలు కంటూ ఇన్నాళ్లూ కాలం గడుపుతున్నాను. కాని ఆకలల్ని ఆచరణలోకి పెట్టలేకపోయేను మా తాతమూలాన్ని. మొదటినుంచీ మాతాత నా మెడకి ఓ బండలాగు చుట్టుకున్నాడు. ఇతణ్ణి వదిలి నేనెక్కడికీ వెళ్లలేకపోయే నిన్నాళ్లూ. నాకు ఎవరైనా ఆశ్రయమిస్తారు. కాని మా ఇద్దరికీ ఇవ్వరు. ఈనాటికి పై కెగబాకడానికి నా నిచ్చెన కనపించింది. మీ పరిచయభాగ్యం లభించింది. ఇదివరకెందరో నా స్నేహాన్నర్థించేరు. కాని ఆ తుచ్ఛులంతా నా శరీరాన్ని వాంఛించేవారే తప్ప, నామీద అందులో ఎవరికీ ప్రేమలేదు. నా జీవితంలో మొట్టమొదటిసారి నన్ను వాంఛించక నా తాతమీద అభిమానంచేత నా స్నేహాన్ని పొందే మీరు నాకు తటస్థపడ్డారు. మీచల్లని కళ్ల నీడల్లో మా తాతని వదిలి నేను వెళ్లిపోతున్నాను. అతడు నా సంరక్షణలోకన్నా మీ అండలో ఎక్కువ సుఖపడతాడు. ఎక్కడకు వెళుతున్నానంటారా? చాలా దూరం. ఎవరితో నంటారా? గణపతీ నేనూ చాలారోజులనుంచి ఒకరినొకరం ప్రేమించుకున్నాం. అతని చేతుల్లో నా భావి జీవితం ఉంచుతున్నాను. మా ఇద్దరినీ ఆశీర్వదించండి. మీది చాలా విశాల హృదయం. నేను మీ అనుమతి లేకుండా వెళ్లిపోయినందుకు నన్ను తప్పక క్షమిస్తారని నాకు తెలుసు — శలవు

— మీ 'శాంత'

బయట వెన్నెల చల్లగా కాస్తోంది. అనుకున్నాడు విశ్వేశ్వరరావు. "డామిట్! వెన్నెల ఎంత వేడిగా ఉంటుంది!!"

